

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 79 | 03-06-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00


## తెలంగాణ కోటి
# రత్నాలవీణ



- త్వరలోనే జాబ్ నోటిఫికేషన్లు విడుదల
- టీజీపీఎస్సీ ద్వారా విడుదల చేస్తాం
- జాబ్ నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ
- న్యాయపరమైన సమస్యలు లేకుండా భర్తీ
- 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ విషెస్
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహణ
- అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిషికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు ధన్యవాదాలు తెలియజేశారు.



2 లో..



## రాజకీయాలు అతీతంగా
# తెలంగాణ అభివృద్ధి

### ఉద్యమకారులను గుర్తించి గౌరవిస్తాం

**తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి పొన్నం**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి రాజకీయ పార్టీలకు అతీతంగా కృషి చేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారిని గౌరవిస్తామని మాటిచ్చారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకొని రాష్ట్ర ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

2




2

## అభివృద్ధి పథంలో
# తెలంగాణ

### అమరుల స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి

**ఆవిర్భావ వేడుకల్లో మంత్రి తుమ్మల**




## సీబీఎస్ఈ అన్ స్క్రీన్
# మార్కింగ్ వివాదం

వార్త 2లో



2

# ఇజ్రాయిల్-హిజ్బుల్ మధ్య కాల్పుల విరమణ

### శాశ్వతంగా కొనసాగాలని ట్రంప్ ఆకాంక్ష

## అమెరికాలో కాల్పుల
# కలకలం

### మస్కటీన్‌లో కాల్పులకు ఏడుగురు మృతి

**వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి**

:అమెరికాలో వరుస కాల్పుల ఘటనలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. తాజాగా అయోవాలో మస్కటీన్‌లోని పలు ప్రాంతాల్లో కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. వారిలో అనుమానిత నిందితుడు కూడా ఉన్నట్లు మస్కటీన్ పోలీసులు తెలిపారు. 210 పార్క్ అవెన్యూలోని ఓ నివాసంలో కాల్పులు జరిగాయని పోలీసులకు సమాచారం అందడంతో పోలీసులు, వైద్యసిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొన్నారు. అక్కడ తుపాకీ గాయాలతో ఉన్న నలుగురిని గుర్తించారు. వారిని ఆస్పత్రికి తరలించేలోపే ప్రాణాలు కోల్పోయారు. మస్కటీన్‌కు చెందిన ర్యాన్ విల్లీస్ (52)ను నిందితుడిగా గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొనేలోపే అతడు అక్కడినుంచి పరారయ్యాడు. అతడి కోసం గాలిస్తుండగా.. మరో ప్రాంతంలో విల్లీస్ తుపాకీతో కాల్చుకొని ప్రాణాలు కోల్పోయాడు.

## తెలంగాణను అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్

**కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం**

**ఆవిర్భావ వేడుకల్లో మంత్రి వివేక విమర్శలు**

**మెదక్, అక్షరకలం ప్రతినిధి**

జిల్లాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్న శంకరంపేట్ లో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి అమర వీరుల స్తూపం దగ్గర నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు అమరవీరుల గుర్తు చేసుకుంటూ ప్రదదర్శించిన కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే స్వేచ్ఛ

**ఎమ్మెల్సీ కోదండరాం కీలక వ్యాక్యాలు**

**పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**


తెలంగాణ జన సమితి కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జరిగాయి. ఎమ్మెల్సీ కోదండరాం రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. '60 ఏళ్ల నిరీక్షణ ఫలించిన రోజు జూన్ 2, మేం ఎప్పుడూ ఆంధ్ర ప్రజలకు వ్యతిరేకం కాదు. తెలంగాణపై ఆంధ్ర పాలకుల పెత్తనాన్ని మాత్రమే వ్యతిరేకించాం' అని కోదండరాం మాట్లాడారు.



సోనియాగాంధీ, సుష్మాస్వరాజ్ తెలంగాణ కోసం కృషి చేశారని, బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ వైఖరితో వ్యవహరించిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత స్వేచ్ఛ వచ్చిందని కోదండరాం తెలిపారు. మరోవైపు హైదరాబాద్ లోక్‌భవన్‌లో రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా జరిగాయి. లోక్‌భవన్‌లో గవర్నర్ జాతీయ పతాకావిష్కరణ చేశారు.

## మరోసారి తీవ్రస్థాయికి
# ఉద్రిక్తతలు

- పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు
- కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన
- 'హార్మూజ్' జలసంధిని పూర్తిగా మూసివేత!!



పశ్చిమ ఆసియా (మిడిల్ ఈస్ట్)లో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లేబనాన్‌లో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత విస్తృతం చేయడాన్ని నిరసిస్తూ.. అమెరికాతో మధ్యవర్తుల ద్వారా జరుగుతున్న దౌత్యపరమైన చర్చలను ఇరాన్ సోమవారం రద్దు చేసుకుంది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ 'తస్నిమ్' ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమ ఆసియాలో యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు పూర్తిగా స్తంభించిపోవడంతో ఇరాన్ చర్చల బృందం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సదరు వార్తా సంస్థ పేర్కొంది.

వార్త 2లో

## రాజకీయాలు అతీతంగా తెలంగాణ అభివృద్ధి

### ఉద్యమకారులను గుర్తించి గౌరవిస్తాం

### తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి పొన్నం

**సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి రాజకీయ పార్టీలకు అతీతంగా కృషి చేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారిని గౌరవిస్తామని మాటిచ్చారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకొని రాష్ట్ర ప్రజల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికను చదివి మంత్రి వినిపించారు. అలాగే, హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను మంత్రి ఎగురవేశారు. హుస్నాబాద్ అంబేడ్కర్ సర్కిల్ దగ్గర జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ నంబర్ 3 ద్వారా తెలంగాణ ఏర్పాటైందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తె తెలంగాణ అనేది కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదని, కోట్లాదిమంది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని చెప్పుకొచ్చారు. త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ, నేడు అభివృద్ధి సంక్షేమానికి చిరునామాగా నిలిచిందని ఉద్ఘాటించారు. తెలంగాణను ప్రజాపాలన ప్రభుత్వంలో మరింత సమానత్వంతో, మరింత ప్రగతితో ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## అభివృద్ధి పథంలో తెలంగాణ

### అమరుల స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి

### ఆవిర్భావ వేడుకల్లో మంత్రి తుమ్మల

**భద్రాద్రి కొత్తగూడెం, అక్షరకలం ప్రతినిధి**

ప్రజాపాలనతో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. అమరుల త్యాగాల పునాదులు మీద తెలంగాణ అవతరించిందని తెలిపారు. అమరుల త్యాగాల స్ఫూర్తిగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనను అందిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ప్రగతి మైదానంలో జాతీయ జెండాను మంత్రి తుమ్మల ఆవిష్కరించారు. జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సశ్యశ్యామలంగా మారేలా సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో ఉద్యాన పంటల సాగులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అగ్ర స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. దేశానికే తలమానికంగా మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెంలో స్థాపించామని ప్రస్తావించారు. ప్రతి రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేసి ప్రజాప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు చేశామని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధి పారిశ్రామిక ప్రగతి కోసం రహదారులు నిర్మిస్తున్నామని మంత్రి తుమ్మల వెల్లడించారు. భద్రాచలం రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యం ఉండేలా రైల్వే కనెక్టివిటీ కోసం కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదన చేశామని అన్నారు. కొత్తగూడెంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు కోసం కేంద్రప్రభుత్వం మార్గదర్శకాలు పాటిస్తామని చెప్పారు. కొత్తగూడెం పట్టణం మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయడంతో అభివృద్ధి బాటలో పయనిస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## సీబీఎస్ఈ అన్ స్క్రీన్ మార్కింగ్ వివాదం

### నివేదిక కోరిన కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆన్-స్క్రీన్ మార్కింగ్ కు సంబంధించిన వివాదం మరింత ముదురుతోంది. కోఎంప్ట్ ఎడ్యుటెక్ సంస్థకు కాంట్రాక్ట్ కేటాయించిన విధానంపై సీబీఎస్ఈ నుంచి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పూర్తి నివేదిక కోరింది. ఈ వ్యవహారంలో అవకతవకలు జరిగాయని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరించింది. కోఎంప్ట్ కు కాంట్రాక్టును కేటాయించేటప్పుడు అనుసరించిన విధానాలు, నిర్ణయం తీసుకునే పక్రియలో పాల్గొన్న అధికారులతో సహా, టెండర్ పక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని సీబీఎస్ఈని మంత్రిత్వ శాఖ కోరింది. తొలిసారిగా అమలు చేసిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ విధానంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వేల ఫిర్యాదులు వచ్చాయి. కొన్ని సమాధాన పత్రాలు సరిగా స్కాన్ కాకపోవడం, పేజీలు కనిపించకపోవడం, మార్కుల లెక్కల్లో పొరపాట్లు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కొన్ని వేల జవాబు పత్రాలను తిరిగి మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాల్సి వచ్చింది . వివాదం రాజకీయ రంగు కూడా పులుముకుంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు ఓఎస్ఎమ్ టెండర్ పక్రియలో మార్పులు చేసి కోఎంప్ట్‌కు అనుకూలంగా నిబంధనలను సడలించారని ఆరోపించారు. టెండర్ నిబంధనల్లో పలు మార్పులు జరిగాయని, దీంతో సంస్థకు అర్హత లభించిందని ఆయన పేర్కొన్నారు. సీబీఎస్ఈ ఈ ఆరోపణలను ఖండించింది. అన్ని నిబంధనలను అనుసరించే కాంట్రాక్ట్ కేటాయించామని, ఎలాంటి అవకతవకలూ జరగలేదని పేర్కొంది. ఈ మొత్తం వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ అంతర్గత విచారణకు ఆదేశించింది.

## ఇజ్రాయిల్-హిజ్బుల్ మధ్య కాల్పుల విరమణ

### శాశ్వతంగా కొనసాగాలని ట్రంప్ ఆకాంక్ష

**వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి**

ఇజ్రాయెల్, ఇరాన్ మద్దతు ఉన్న హెజ్‌బొల్లా మధ్య జరుగుతున్న ఘర్షణలు శాశ్వతంగా ముగియాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆకాంక్షించారు. ఇరుపక్షాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని ఆయన పేర్కొన్నారు. హెజ్‌బొల్లా-ఇజ్రాయెల్ మధ్య దాడులు ఆగిపోవడంతో శాంతి చర్చల్లో ఇరాన్ చురుకుగా పాల్గొంటోందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ఖాతా 'ట్రూత్'లో ఓ పోస్ట్ చేశారు. 'ఇజ్రాయెల్‌పై కాల్పులు ఆపేందుకు హెజ్‌బొల్లా అంగీకరించింది. అలాగే ఇజ్రాయెల్ కూడా హెజ్‌బొల్లాపై దాడులు నిలిపివేయడానికి ఒప్పుకుంది. ఇది ఎంతకాలం కొనసాగుతుందో చూడాలి. ఇది శాశ్వతంగా కొనసాగాలని ఆశిస్తున్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహుతో చాలా మంచి సంభాషణ జరిగిందని ట్రంప్ చెప్పారు. అయితే పరిస్థితి పూర్తిగా ప్రశాంతంగా మారలేదని అంతర్జాతీయ మీడియా నివేదికలు చెబుతున్నాయి. కాల్పుల విరమణ ప్రకటన వచ్చిన తర్వాత కూడా దక్షిణ లెబనాన్ ప్రాంతాల్లో దాడులు, రాకెట్ ప్రయోగాల వార్తలు వెలువడ్డాయి. దీంతో ఈ ఒప్పందం ఎంతకాలం నిలుస్తుందన్న దానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా లెబనాన్‌లో ఉద్రిక్తతలు తగ్గించడం అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న చర్చలకు కీలకమని విశ్లేషకులు భావిస్తున్నారు.



# తెలంగాణ కోటి రత్నాలవీణ

### త్వరలోనే జాబ్ నోటిఫికేషన్లు విడుదల

### టీజీపీఎస్సీ ద్వారా విడుదల చేస్తాం

### జాబ్ నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ

### న్యాయపరమైన సమస్యలు లేకుండా భర్తీ

### 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం

### నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం

### అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేస్తాం

### సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

### ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ విషెస్

### ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహణ

### అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**




తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిషికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకలలో భాగంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు. "పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది" అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు మాటలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. కాళోజీ స్ఫూర్తితోనే తాము అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, తమది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వం అన్నారు. గత 30 నెలల తమ పాలనలో ప్రజా సంకల్పాన్ని నిజం చేయడంలో విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఈ వేదికగా హామీ ఇచ్చారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఇప్పటివరకు 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీలకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, విద్యా రంగంలో భాగంగా ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ క్లాసులు ప్రారంభించామన్నారు. ఈ ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, త్వరలోనే జూనియర్ కాలేజీల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అద్దె ఇళ్ల బాధలు, కష్టాల నుండి పేదలకు విముక్తి కలిగించేందుకు గత 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించగా, ఇందుకోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేశామని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఈసారి క్యూఆర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. కొత్త రేషన్‌కార్డులను కూడా పంపిణీ చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నామని స్పష్టం చేశారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు.మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్? రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

కాగా.. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా అసెంబ్లీ సమీపంలోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు జాతీయ జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో హైదరాబాద్‌లోని సచివాలయం, అసెంబ్లీ భవనాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తొలి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. హనుమకొండలో అమరవీరుల స్థూపానికి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వద్ద నివాళి అర్పించి జెండాను ఆవిష్కరించారు. నల్గొండ క్లాక్ టవర్ కూడలి వద్ద అమరవీరుల స్థూపానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాళి అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పుష్పాలతో నివాళి అర్పించారు. అనంతరం పోలీసు పరేడ్ మైదానంలో జాతీయపతాకావిష్కరణ చేశారు. నల్గొండలోని కలెక్టరేట్?లో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. అమరవీరుల త్యాగ ఫలితమే మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. తెలంగాణ చరిత్ర గురించి మాట్లాడాలంటే నల్గొండ ప్రస్తావన లేకుండా ఒక్క పేజీ కూడా ముందుకు సాగదన్నారు. నల్గొండ కేవలం జిల్లా కాదని విప్లవాల పురిటి గడ్డ, అన్యాయంపై తిరగబడ్డ వీరుల అడ్డా అని వెంకట్?రెడ్డి చెప్పారు. నా భూమి జోలికొస్తే ఆ భూమిలోనే నీ గోరి కడతాం అని దొరల గుండెల్లో వణుకు పుట్టించిందన్నారు. నల్గొండ గడ్డ మన పిల్లలు లాఠీ దెబ్బలు తింటే, శ్రీకాంతాచారి తన ప్రాణాన్ని త్యాగం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేదని అన్నారు. తానెప్పుడూ పదవుల కోసం ఆశపడలేదని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేరకపోతే ఈ పదవులు ఎందుకని నాడు మంత్రి పదవిని విసిరికొట్టి ఉద్యమంలోకి దిగిన చరిత్ర తనదన్నారు.



# మరోసారి తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

### పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

### కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు

### చర్చలు నిలిపేస్తున్నామని

### ఇరాన్ ప్రకటన

### 'హోర్ముజ్' జలసంధిని పూర్తిగా మూసివేత!!

**న్యూఢిల్లీ,**

పశ్చిమ ఆసియా (మిడిల్ ఈస్ట్)లో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లెబనాన్‌లో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత విస్తృతం చేయడాన్ని నిరసిస్తూ.. అమెరికాతో మధ్యవర్తుల ద్వారా జరుగుతున్న దౌత్యపరమైన చర్చలను ఇరాన్ సోమవారం రద్దు చేసుకుంది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ 'తస్నిమ్' ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమ ఆసియాలో యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు పూర్తిగా స్తంభించిపోవడంతో ఇరాన్ చర్చల బృందం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సదరు వార్తా సంస్థ పేర్కొంది. ఈ చర్చల నిలిపివేతపై ఇరాన్ ప్రతినిధులు స్పందిస్తూ.. "లెబనాన్‌లో ఇజ్రాయెల్ నిరంతరం సాగిస్తున్న అకృత్యాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. కాల్పుల విరమణ ఒప్పందానికి లెబనాన్ అంశం ఒక ముఖ్యమైన ముందస్తు షరతు. కానీ ఇప్పుడు లెబనాన్‌తో సహా అన్ని రంగాలలోనూ ఈ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించింది. అందుకే మధ్యవర్తుల ద్వారా అమెరికాతో జరుపుతున్న చర్చలను, పత్రాల మార్పిడిని ఇరాన్ బృందం తాత్కాలికంగా నిలిపివేస్తోంది" అని తస్నిమ్ నివేదించింది.ఆక్రమిత ప్రాంతాల నుండి ఇజ్రాయెల్ దళాలు పూర్తిగా వెనక్కి వెళ్లాలని, అలాగే గాజా, లెబనాన్‌లలో సైనిక చర్యలను పూర్తిగా నిలిపివేయాలనే తమ డిమాండ్లు నెరవేరే వరకు అమెరికాతో దౌత్యపరమైన చర్చలను తిరిగి ప్రారంభించే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ నిర్ణయానికి కొద్దిసేపటి ముందే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ సోషల్ మీడియా వేదికగా అమెరికా, ఇజ్రాయెల్‌లను హెచ్చరించారు. లెబనాన్‌లో ఉద్రిక్తతలు పెంచడం అంటే.. అమెరికాతో కుదిరిన విస్తృత కాల్పుల విరమణ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని ఆయన స్పష్టం చేశారు. "ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అనేది నిస్సందేహంగా లెబనాన్‌తో సహా అన్ని రంగాలకు వర్తిస్తుంది. ఏదైనా ఒక రంగంలో దీనిని ఉల్లంఘిస్తే, అది అన్ని వైపులా ఉల్లంఘించినట్లే అవుతుంది. దీనివల్ల వచ్చే పరిణామాలకు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది." అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ పేర్కొన్నారు. అమెరికాతో దౌత్య సంబంధాలు తెంచుకోవడంతో పాటు, ఇరాన్ తన కూటమి దేశాలతో కలిసి అంతర్జాతీయంగా అత్యంత కీలకమైన 'స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్'ను పూర్తిగా స్తంభించిపోయేలా చేయడానికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు ప్రకటించింది.దీనితో పాటు ఎర్రసముద్రంలోని 'బాబ్ ఎల్ మండేబ్'జలసంధి లోనూ ఇతర వ్యూహాత్మక పంథాలను అస్త్రాలుగా మార్చి, ఇజ్రాయెల్ మరియు దానికి మద్దతు ఇస్తున్న దేశాలను ఆర్థికంగా, సైనికంగా 'శిక్షించాలని' ఇరాన్ కూటమి నిర్ణయించింది. గాజా, లెబనాన్‌లలో ఇజ్రాయెల్ క్రూరమైన ఆర్మీ ఆపరేషన్లను తక్షణమే ఆపాలని, లేదంటే ఈ ప్రతిఘటన మరింత తీవ్రంగా ఉంటుందని ఇరాన్ పట్టుబడుతోంది. ఈ పరిణామాల వల్ల అంతర్జాతీయ చమురు సరఫరాకు మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జర్నలిస్టుసమస్యలపైజిల్లాఅధికారులకు వినతిపత్రం అందజేసిన. టియుడబ్ల్యుజె,ఐజెయు,నాయకులు.





**అక్షర కలం / భద్రాచలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వివిధపత్రికలు చానల్స్.లోపనిచేస్తున్న జర్నలిస్టులకు .అర్హులైన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలి. .ప్రతిజర్నలిస్టులకుఇండ్లస్థలం,ఇందిరమ్మఇల్లుమం జూరుచేయాలని .జర్నలిస్టులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి .జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో,కళాశాలలోయాభైశాతం ఫీజు రాయితీ ఐదు.జర్నలిస్టుకుటుంబాలకుప్రైవేటు వైద్యశాలలో రాయితీతో కూడిన వైద్య సౌకర్యం అందించాలి. .అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రైల్వే పాస్ పునరుద్ధరించాలి. .జర్నలిస్టు వాహనాలకు పోలీస్ స్టిక్కర్ ఏర్పాటు చేయాలి. .ప్రతి జర్నలిస్టులకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు రమణారెడ్డి, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు జె. వెంకటరత్నం,కార్యదర్శి జే.రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి నాగచంద్ర,ఐజెయు,జిల్లా సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణరాష్ట్రఅవతరణదినోత్సవం సందర్భంగాజెండానుఆవిష్కరించిన. ఎమ్మెల్యే డా,,తెల్లం.వెంకట్రావు .



**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలంఎమ్మెల్యేక్యాంపుకార్యాలయంలో మరియు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గకార్యాలయంలోతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండానుఆవిష్కరించిన స్థానికఎమ్మెల్యేడా,,తెల్లం. వెంకట్రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాలను ఎమ్మెల్యేగుర్తుకుచేశారు.తెలంగాణ అమరవీరులఆశ యాల ు,ప్రజలఆకాంక్షలకుఅనుగుణంగాప్రజాపాలనను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీసీనియర్.నాయకులు,కార్యకర్తలు,మహిళ కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ నాయకులు,అభిమానులుతదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**అక్షర కలం / ఇల్లందు.**

ఇల్లందు మండల లోని పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చందావత్ రమేష్ బాబు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు జెండా ఆవిష్కరణ చేశారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి కొబ్బరికాయలు కొట్టి పూలమాలలు వేసి, తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల సాకారమైన ఈ రోజు, మొదటిసారిగా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేయడం చాలా సంతోషం అనిపించిందన్నారు. ఈ అవకాశం ఇచ్చిన విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ , ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు, అంగన్వాడీ టీచర్స్,గ్రామ పెద్దలు,గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం.



**అక్షర కలం / ఇల్లెందు.**

తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాలా రాజేందర్ తెలంగాణా తల్లి గ్రహానికి పూలదండలు వేసి పార్టీ జెండాను ఎగురవేశారు, అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ శీలం రమేష్ జాతీయ జెండాను ఎగరవేశారు. తదనంతరం 1969 తొలి ఉద్యమకారులైన ఆడెపు రాంచందర్, చందా చాంద్రశేఖర్, దిండిగాల యాదిరెడ్డి, సాధత్ అలీ, మహుమ్మద్ వహీద్, పాస్యు, ఆకుల చందర్ రావు, ఎర్రబెల్లి కిష్టయ్య, బీబి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ 1969 తొలి ఉద్యమకారుల స్ఫూర్తితో ఆ తర్వాత జరిగిన తెలంగాణ ఉద్యమాలు చైతన్యవంతం అయ్యాయని ముఖ్యంగా కెసిఆర్ నాయకత్వంలో 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటుతో తెలంగాణ ఉద్యమానికి బలం చేకూరిందని వారి నాయకత్వంలో రాష్ట్రమంతా ఉద్యమ బాటలో నడిచి అనేక పోరాటాలు బలిదానాలతోపాటు చివరకు తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రం సాకారం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

### ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అక్షర కలం,(చౌటుప్పల్):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మన్మధ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మన్మధ కుమార్ జెండాను ఆవిష్కరించి,తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.అనంతరం పోలీస్ అధికారులు,సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కె. యాదగిరి, కృష్ణమాల్,నర్సిరెడ్డి, రవీందర్,రాంబాబు తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఎస్ బి, ఇంటెలిజెన్స్ విభాగాలకు చెందిన అధికారులు కూడా పాల్గొని జెండా వందనం చేశారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య

**అక్షర కలం / ఇల్లెందు.**

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం ప్రభుత్వ శాసన సభ్యుల క్యాంపు కార్యాలయం లో ఇల్లందు శాసనసభ్యులు తివర్ణ పతాక జెండా అవిష్కరణ చేసి, స్వరాష్ట్ర సాధనకు అసువులుబాసిన ఆమరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం ఇల్లందు పురపాలకం కార్యాలయం, మార్కెట్ యార్డ్, సింగరేణి క్యాంప్ ఆఫీస్ లో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య మాట్లాడుతూ అమరుల ప్రాణ త్యాగాలకు చలించి పోయిన సౌనియా గాంధీ తెలంగాణ ప్రజల కల ప్రత్యేక రాష్ట్రం కోసం అమరులైన కుటుంబాలను గౌరవిస్తూ, ప్రభుత్వ పధకాలలో, పదవులలో సమాన గుర్తింపు కల్పించామన్నారు. అమరుల ఆశయ సాధనకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన శ్రీకాంతాచారి అమ్మ శంకరమ్మ కు ప్రజా ప్రభుత్వంలో మహిళ కమిషన్ సభ్యురాలుగా అవకాశం కల్పించామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన లో ప్రతి కుటుంబంకు సంక్షేమ పథకాలతో పాటు, కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలనే సంకల్పంతో ప్రతి పధకం మహిళ సోదరిమణుల పేరిట ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆవిఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, ఇల్లందు పురపాలక చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, ఇల్లందు పట్టణ, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోళ్ళ సూర్యం, మండల రాంమహేష్, ఐ ఎన్ టి యు సి నాయకులు జగన్నాథం,మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బిజ్జా వెంకటేశ్వర్లు,మాజీ పురపాలకం చైర్మెన్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యదల అనసూర్య, సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షురాలు పాయం స్వాతి, మాజీ పురపాలకం వైస్ చైర్మెన్ పులిగండ్ల మాధవరావు,జిల్లా కాంగ్రెస్ కమిటి సభ్యులు జీవి. భద్రం,కో ఆప్షన్ మెంబర్ మడుగు సాంబమూర్తి,మార్కెట్ కమిటి డైరెక్టర్లు బొల్లి రాజు,కుంజా వసంతరావు,కౌన్సలర్స్ సైదిమియా, అజ్మీర వంశీ, చిల్లా విజయ భారతి, రాధ కమల్ కోరి, రేఖ స్వరూప, గొపగాని రాజు, గందె పద్మ,మెరుగు కార్తీక్, మొగిలి లక్ష్మీ, నీరుడు ఉపేంద్ర,సోని భాయ్ కోరి, ఉల్లింగ విజయలక్ష్మీ, ఎండీ.జాఫర్, కొర్లపాటి శివకిరణ్, చెనిగారపు శృతి, సుభాష్ నగర్ సర్పంచులు వల్లాల మంగమ్మ, మెచ్చా సాయమ్మ, నాయకులు పూనెం సురేందర్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు పులి సైదులు,తాటి భిక్షం,కాకటి భార్గవ్, జనగం కోటెశ్వరరావు, చెన్నూరి శ్రీను, ఉపేందర్,టౌన్ మహిళ అధ్యక్షురాలు స్వరూప, వెంకటమ్మ,



ప్రసన్న కుమార్, యాదవ్,హరినాధ్, ఈశ్వర్, పెండేల హరికృష్ణ మేకల శ్యామ్ మాదిగనాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## మధుర గాయని చిన్మయి....!

**గాయని చిన్మయికి ప్రభుత్వం ఉపాధి అవకాశం కల్పించాలి...**

**అవకాశం కల్పిస్తే ఉన్నత స్థాయికి..**

**అక్షర కలం / పినపాక .**

చిన్న వయసు లోనే పాటలంటే మక్కువ.ఆమెతో పాటలు పాడించుకొని తోటి విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది అభినందనలతో ముంచెత్తే వారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెంకటాపురం మండలంలోని బెస్తగూడెం గ్రామంలో సామాన్య కుటుంబం, వ్యవసాయం, కూలి చేసుకొని కుటుంబాన్ని పోషించే గజ్జెల సమ్మయ్య,సుశీల దంపతులకు ముచ్చటగా ముగ్గురు కూతుర్లు, అందులో మూడవ కూతురు చిన్మయి, చిన్నతనం నుంచే పాట లంటే చాలా మక్కువ.చిన్మయి స్కూల్ కి వచ్చిందంటే చాలు తోటి విద్యార్థులు ఆమెతో పాటలు పాడించుకొని ఆనందించేవారు.అదే విధంగా చిన్మయి తల్లిదండ్రులు కూడా తన కూతురిని ఎంకరేజ్



చేసేవారు.వ్యవసాయం కూలి పని చేసుకుని కుటుంబాన్ని పోషిస్తున్న గజ్జెల సమ్మయ్య సుశీల లకు చిన్మయి అంటే చాలా ఇష్టం.పేదరికం లోను అక్కడే పదవ తరగతి పూర్తి చేసింది. కుటుంబ పరిస్థితులు బాగాలేక ఖమ్మం లో తన చిన్నమ్మ వద్దకు వెళ్లి చదువులు పూర్తి చేసుకుంటూ మంచి గాయనిగా ఎదగాలనే తపనతో ఖమ్మం తన చిన్నమ్మ వద్ద కు చేరింది.ఈ సందర్భంగా స్థానిక కళాకారులు స్నేహ అనే సీనియర్ గాయకురా లు,మరియు గాయకులు జానీ తో పరిచయం పెంచుకొని వారి సహకారం తో అక్కడక్కడ స్టేజి షోలు ఇవ్వడం ప్రారంభించింది.ప్రోగ్రాం ఇచ్చిన చోటల్లా ప్రేక్షకులు చిన్మయి గొంతు సినీ గాయని చిత్రలా ఉంది అంటూ పలువురు ప్రశంసలు కురిపిం చేవారు.గత 15 సంవత్సరాల నుండి ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో కొన్ని వందల మ్యూజికల్ నైట్ ఆర్కెస్ట్రా లలో ప్రదర్శనలు ఇచ్చింది.తను షోలు చేస్తూ వచ్చిన డబ్బుతో కొంత కుటుంబానికి ,మరి కొంత డబ్బు కొత్త ఇల్లు నిర్మాణానికి వెచ్చించి తను పుట్టిపెరిగిన వెంకట పురం బెస్తగూడెం గ్రామంలో ఇల్లు కట్టుకుంది. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్ర నలుమూ లలో వందలాది ప్రదర్శన లు ఇచ్చి ప్రేక్షకులను మెప్పించింది. ప్రస్తుతం చిన్మయి వివాహం చేసుకుని ఒక బాబుకి జన్మనిచ్చింది.ఇప్పటికీ ఆర్కెస్ట్రా ప్రోగ్రాంలో తన పదునైన గొంతుతో ఆనాటి నుండి నేటి ఈనాటి వరకు పలు చిత్రాల పాటలు పాడుతూ,ముఖ్యంగా “విరిసినది.. వసంత గానం వలపుల పల్లవిగా.. మనసే మందారమై వయసే మకరందమై.. అదేదో మాయచేసినదీ…అనే భైరవ ద్వీపం చిత్రం లోని పాటతో ప్రేక్షకులను మంత్రముగ్ధలను చేస్తోంది.తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక శాఖ నుంచి కళాకారు లకు ఉపాధి కల్పించే పథకం ఏది ప్రవేశపెట్టిన సీనియర్ నాయకురాలు అభినవ చిత్ర గాయని చిన్మయికి అవకాశం కల్పించాలని చిన్మయి రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తుంది.

## సుమన్ నివాసాన్ని సందర్శించిన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

**మందమర్రి, జూన్ 02 అక్షర కలం:**



అధికారక పర్యటనలో భాగంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు విచ్చేసిన శాసన మండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ముదిరాజ్ తన తిరుగు ప్రయాణంలో పట్టణంలో నివాసం ఉండే తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన జిల్లా అధ్యక్షుడు, పాత్రికేయుడు గరిగే సుమన్ నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సుమన్ – భూమిక దంపతులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు, పలువురు, పలు సంఘాల నాయకులు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సుమన్ కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బల్ల సత్తయ్య, మత్స్య శాఖ వరంగల్ జిల్లా అధ్యక్షులు చొప్పరి సోమయ్య, ముదిరాజ్ మహాసభ ఎన్నారై విభాగం రాష్ట్ర కన్వీనర్ సానబోయిన రాజ్ కుమార్, మహాసభ జిల్లా అధ్యక్షుడు గరిగంటి కొమురయ్య, పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు, పాల్గొన్నారు.

## మహిళలు రవాణా రంగంలో ప్రవేశించడం వల్ల మహిళా సాధికారత పెరుగుతుంది....

**మెదక్ /కొల్చారం జూన్ 02(అక్షర కలం):-**

అజివిక గ్రామీణ ఎక్స్ ప్రెస్ యోజన పథకం కింద 3,35,000 రూపాయల ధర కల్గిన మహేంద్ర ఎలక్ట్రిక్ ఆటోను మక్తా భూపతిపూర్ గ్రామానికి చెందిన కే.సంధ్య రాణి కి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. సంధ్య రాణి గత రెండు సంవత్సరాల కిత్రం గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యాలయంలో ఉపాధి నిమిత్తం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులు పరిశీలిన అనంతరం సంధ్య రాణినీ అర్హులు గా గుర్తించి ఆటో ను మంజూరు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూఈ పథకం ద్వారా వెనుకబడిన ప్రాంతాలలో నివసించే ప్రజలకు సురక్షితమైన రవాణా అందుబాటులోకి వస్తుందనీ, మహిళలు రవాణా రంగంలోకి ప్రవేశించడం వల్ల మహిళా సాధికారత పెరుగుతుందనీ అన్నారు. ఆజీవిక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన (ఆగేయ్ ) అనేది ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన ఒక ప్రత్యేకమైన పథకం. గ్రామీణ ప్రాంతాలలో నివసించే స్వయం సహాయక సంఘాల (షగ్ ) మహిళలకు రవాణా సేవలను నడుపుకునే అవకాశం కల్పించడం ద్వారా, వారికి అదనపు ఆదాయాన్ని మరియు ఉపాధిని అందించడం దీని ముఖ్య ఉద్దేశం అని అన్నారు.మహిళలు సొంతంగా ఆర్థికంగా ఎదగాలన్నారు. మక్తా భూపతిపూర్ లో రవాణాకు సమస్య ఉందని ,ఎలాంటి సౌకర్యం లేదని తన దృష్టికి వచ్చిన వెంబడే ఎలక్ట్రిక్ ఆటో మంజూరు చేశామన్నారు. ఆటో డ్రైవర్ గా మారి అదనపు కలెక్టర్ నగేష్ ఆటో నడిపారు. ఆటోలో ప్రయాణికులు గా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రయాణించారు. ఈ సన్నివేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ రావు,అదనపు గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సరస్వతి,డి పి యం యాదయ్య, ఏ పి యం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## టాప్-30 విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ చేసిన కేటీఆర్

సిరిసిల్ల నియోజకవర్గంలో పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మొదటి 30 మంది విద్యార్థులకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల శాసన సభ్యులు, మాజీ మంత్రి వర్యులు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు సిరిసిల్ల పట్టణంలోని గీతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లను పంపిణీ చేసి అభినందించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ,విద్యార్థుల కష్టానికి గుర్తింపుగా అందిస్తున్న ఈ




ప్రోత్సాహకాలు మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. నేటి డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు ఎంతో అవసరమని, ట్యాబ్‌లను విద్యాభివృద్ధికి వినియోగించుకొని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.కార్యక్రమంలో గీతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదా, ఉపాధ్యాయులు, సిరిసిల్ల పట్టణ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యతో పాటు పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ప్రతిభను గుర్తించి, విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు నింపే “గిఫ్ట్ ఏ స్మైల్” కార్యక్రమం మరోసారి సిరిసిల్లలో విద్యకు, విద్యార్థుల భవిష్యత్తుకు కేటీఆర్ అందిస్తున్న ప్రాధాన్యతను చాటిచెప్పింది.

## మహిళలకు న్యాయ అవగాహన అత్యవసరం

**సమస్యలపై చట్టపరమైన సలహాలు అందించిన జడ్జి డి.ఇందిర**

**మహబూబ్‌నగర్, జూన్ 2(అక్షర కలం):**

మహబూబ్‌నగర్ పట్టణంలోని ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రంలో మహిళల కోసం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి డి ఇందిర హాజరై మహిళలకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడాల్సిన అవసరం లేదని, ప్రతి సమస్యకు చట్టపరమైన పరిష్కారం ఉంటుందని తెలిపారు. కుటుంబ, సామాజిక సమస్యల సమయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ముఖ్యంగా బాల్య వివాహాలు, గృహహింస నిరోధక చట్టం, ్రాజుూా చట్టాలపై విస్తృతంగా వివరించి మహిళలకు న్యాయపరమైన హక్కులపై అవగాహన కల్పించారు. మహిళలు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు రావాలని, అవసరమైతే జిల్లా న్యాయ సేవా సంస్థలను సంప్రదించాలని సూచించారు. న్యాయ అవగాహనతోనే సమాజంలో మహిళల భద్రత, సాధికారత మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రం పర్యవేక్షకులు గుండా మనోహర్, ప్యానెల్ అడ్వకేట్ టి.కృష్ణ, సెట్విన్ విజయ్‌కుమార్, పారా లీగల్ వాలంటీర్లు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# తెలంగాణ మేధావులు ఆలోచించాలి !

**తెలంగాణ ఆవిర్భావంపై మేధావులు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఆవిర్భావం తరవాత తెలంగాణ లక్ష్యాలను సాధించిందా అన్నది లెక్కలు వేయాలి. ఉమ్మడి ఎపిలో ఉన్న పరిస్థితులకన్నా ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా సాధించిన పురోగతి అంటూ ఏమీ లేదు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్ కట్టుతప్పింది. నీళ్లు లేవు. నిధులు, నియామ కాలు మాత్రం పాలక పార్టీలకు చేరాయి. మృత్యువు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెచ్చానన్న కెసిఆర్ కుటుంబం బాగుపడింది. ఆయనను నమ్ముకుని నడిచిన వారు బాగుపడ్డారు. తరవాత కాంగ్రెస్ అధికారం చేపట్టాక ఇప్పుడు, ఆ పార్టీ నేతలు బాగు పడ్డారు. వారిలో కొందరికి పదవులు వచ్చాయి. కానీ కోరుకున్న తెలంగాణ మాత్రం సాకారం కాలేదు. ప్రొఫెసర్ కోదండరామ్ లాంటి వారు మౌనం దాల్చారు. ఆయన ఓ ఎమ్మెల్సీ పదవితో పెదవి విప్పడం లేదు. ఇప్పుడు మేధావులు మరోమారు గళం విప్పాల్సిన సమయమిది. ఎందుకంటే జనం కోరుకుని త్యాగాలు చేస్తే, రాజకీయ నాయకులు అధికారం అనుభవిస్తున్నారు. పదవులు చేపట్టారు. అంతే తప్ప మరోటి కాదన్నది నగ్న సత్యం. అన్నింటికి మించి తెలంగాణ అప్పులపాలయ్యింది.**

లక్షల కోట్లు అప్పులు చేసి సాధించింది శూన్యం. రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లు మాత్రమే బాగుపడ్డారు. అప్పులు తీర్చే మార్గం కనపడడం లేదు. సంక్షేమం పేరిట చేస్తున్న కిలో రూపాయి బియ్యం, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, ఉచిత కరెంట్ మాత్రమే అభివృద్ధి కాదు. దీంతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటే సరిపోదు. సంక్షేమ హాస్టళ్లు దినదినగండంగా సాగుతున్నాయి. విద్య, వైద్య రంగంలో అభివృద్ధి జరగడం లేదు. ప్రైవేటు విద్యారంగం, వైద్యరంగం మాఫియాలా తయారయ్యింది. ఇవన్నీ పెద్ద సమస్యలే. వీటిని పరిష్కరించడం లేదు. అటు ఎపి కూడా అప్పుల్లో కూరుకు పోయింది. అమరావతి నిర్మాణం ప్రహసనంలా సాగుతోంది. పోలవరం అంచనాలు పెంచుకుంటూ దోచుకుంటున్నారు. తెలంగాణలో కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్ట్ చేపట్టి దోపిడీకి గురి చేశారు. భూములు మాయం అవుతున్నాయి. ఇసుక మాఫియా, మట్టి మాఫియా, గ్రనైట్ మాఫియాలు చెలరేగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెద్దగా అభివృద్ధి పనులు చేయలేక పోతోంది. నిష్పాక్షికంగా గమనిస్తే ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు అనేకం ఉన్నాయి. ముందుగా ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం




పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. ఉద్యోగులు లంచం ముట్టనిదే ఫైలు కదల్చడం లేదు. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ పాలనను ప్రజలు చూశారు. అప్పుడు అధికారం అంతా ఆయన చుట్టూనే కేంద్రీకృతం అయి ఉండేది. ప్రభుత్వం అంటే కేసీఆర్, కేసీఆర్ అంటే ప్రభుత్వం అన్న అభిప్రాయం ప్రచారం చేశారు. అభివృద్ధి పేరుతో నయవంచన చేశారు. చెరువుల బాగుపడకున్నా, ఇంటింటికీ నల్లారాకున్నా ఊదరగొట్టారు. కాళేశ్వరం పేరుతో లక్ష ఎకరాలని నమ్మించారు. ఇవన్నీ ఎత్తి చూపి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కూడా పెద్దగా ప్రభావం చూపట్టలేకపోతున్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఆర్భాటం చేస్తున్నారు. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదు. ఇది ప్రజల చేతుల్లో ఉన్న నిర్ణయం. తెలంగాణలో గణనీయమైన మార్పు చేఇస, ప్రల జీవితాలు మర్చగలిగిన నాడే ప్రజలు మరోమారు అధికారం కోసం ఆలోచిస్తారు. వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్న రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగా తెలంగాన ప్రజల జీవితాల్లో ఏ మార్పు తీసుకుని వచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇప్పటికీ మంత్రి పదవుల కోసం చాలామంది వెంపర్లాడుతున్నారు. ప్రస్తుతానికి కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి ఒక్కరే బయటపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఇప్పటికే రెండున్నరేళ్లు గడుస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ పురోగతికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రకటించలేదు. కొత్తగా ఉద్యోగాల కల్పన కు గట్టి చర్యలు తీసుకోవాలి. సాగు, తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు పెద్ద ఎత్తు చర్యలు తీసుకోవాలి. ధాన్యం కొనుగోళ్ల ప్రహసనం లేకుండా చేయగలగాలి. ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పినా ఇప్పటికీ అతీగతీ లేదు. ఇప్పుడు కేశవరావు కమిటీ ఏం చేస్తుందో చూడాలి. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా చూసుకోవాలంటే అనేక పనులు చేయాల్సి ఉంది. ఇప్పటికే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం ప్రచారం అవుతోంది. రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో దీనిపై ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇచ్చిన హామీలు, అమలు చేస్తున్నామా లేదా అన్నది చూడాలి. మరోవైపు కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా సాగుతోంది. ఇవన్నీ అధిగమించి తెలంగాణ అభివృద్ధికి నడుం బిగిస్తే రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తారు. లేకుంటే అందరిలాగే ఆయన చరిత్రా మట్టిలో కలుస్తుంది. ఇవన్ఈన గమనించి కూడా మేధావి వర్గం మౌనంగా ఉంటోంది. వీటిపై గళం ఎత్తాలి. తెలంగాణ పునర్నిర్మాణం కోసం ముందుకు రావాలి. లేకుంటే మళ్లీ దగపడుతుందని గుర్తించాలి.

# తెలంగాణ త్యాగాల ఫలితమే నేటి అభివృద్ధి : ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

**మహబూబ్‌నగర్, జూన్ 2 (అక్షర కలం):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జూపల్లి కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది ఉద్యమకారులు చేసిన త్యాగాలు, అమరవీరుల బలిదానాల ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ప్రతి



తెలంగాణ బిడ్డకు గర్వకారణమని, రాష్ట్ర పురోగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి. జానకి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో ఎంతో అభివృద్ధి సాధించిన సింగరేణి

## ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

**మందమర్రి, జూన్ 02 అక్షర కలం:**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడిచిందని, స్వరాష్ట్రంలో సింగరేణి ఎంతో అభివృద్ధి సాధించిందని సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని సింగరేణి ఆధ్వర్యంలో మంగళవారం ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో ఘనంగా నిర్వహించారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ముందుగా ఏరియాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని రామాలయం చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం రామకృష్ణాపూర్ సూపర్ బజార్ సెంటర్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకొని, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. తదనంతరం మందమర్రి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో



తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించి, అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను ప్రారంభించారు. ఏరియా జిఎం కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, ముందుగా పట్టణ ప్రజలకు, అధికారులకు, ఉద్యోగులకు, సింగరేణితో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో అమరవీరుల త్యాగాలు, దశాబ్దాల పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకై సకల జనుల సమ్మె లో పాల్గొని, రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సింగరేణి ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైనదన్నారు. సింగరేణి ఉద్యోగులు మరింత ఉత్సాహంతో సింగరేణి అభివృద్ధికి, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. సాంస్కృతిక వైభవానికి, వీరత్వానికి ప్రతీక అయిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతుందని



తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో చీకట్లను చీల్చి, వెలుగులు నింపడంలో తెలంగాణ కామధేనువు సింగరేణి సంస్థ, ఉద్యోగుల శ్రమను వెలకట్టలేనిదని కొనియాడారు. ఇదే సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సాయంత్రం సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన సాంస్కృత కార్యక్రమాలు, ఆటపాటలు వీక్షకులను విశేషంగా అలరించాయి. అనంతరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధాన చేశారు. అదేవిధంగా సింగరేణి ఏరియా ఉత్తమ ఉద్యోగులను సైతం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం జివిల్ ప్రసాద్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, కేకే గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదర్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జ, డిజిఎం పర్సనల్ అశోక్, డిజిఎం ఐఈడి కిరణ్ కుమార్, ఏఐటియుసి రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి అక్బర్ ఆలీ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ, సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మతాల పేరుతో రాజకీయాలు చేస్తే ఫలితాలు శూన్యం..

**మైనార్టీల సంక్షేమానికి సర్కార్ కృషి..**

**జగిత్యాల జిల్లా కేంద్రంలో మైనార్టీ డిగ్రీ కళాశాల ఏర్పాటు..**

**రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్..**

**జగిత్యాల జూన్ 2 (అక్షర కలం)**

మతాల పేరుతో రాజకీయాలు చేస్తే అభివృద్ధి శూన్యమని తాను మత రాజకీయాలకు దూరంగా ఉంటానని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ అన్నారు. జగిత్యాలలో మంత్రి అజారుద్దీన్‌తో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్య తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు..
ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ 1969 నుండి మొదలుకొని అనేక ఉద్యమాలు చేపట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలు స్వరాష్ట్రాన్ని 2014లో సాధించుకున్నారని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. క్రికెటర్ గా తన



కెరియర్ ప్రారంభించి ప్రస్తుతం రాజకీయాల్లో కొనసాగుతున్నానని మంత్రి తెలిపారు. మతాల పేరుతో కొందరు రాజకీయాలు చేస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ అన్నారు. గత రాజకీయాలకు తాను దూరంగా ఉంటానని టీం వర్క్ చేస్తేనే ఫలితాలు వస్తాయని అజారుద్దీన్ తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రైజింగ్ తెలంగాణ పేరుతో ముందుకు సాగుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణకు గుర్తింపు తీసుకు వస్తున్నారని మంత్రి అన్నారు. విద్యా ద్వారానే సమాజంలో మార్పులు వస్తాయని ఎందుకు అనుగుణంగా విద్య వ్యవస్థలో ముఖ్యమంత్రి సమూల మార్పులు తీసుకువచ్చారని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. జగిత్యాల జిల్లాలో మైనార్టీ సమస్యలు ఉన్నాయని మంత్రి అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మైనార్టీల సమస్యల పై ఒక సమావేశం ఏర్పాటు చేయాలని అజారుద్దీన్ స్థానిక నాయకులను కోరారు. జిల్లా కేంద్రంలో ఈద్గా, కాబరస్థాన్ ఏర్పాటు పై కలెక్టర్ తో మాట్లాడి సమస్య ను పరిష్కరిస్తానని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు.. విద్యార్థుల స్కాలర్ షిప్ సమస్యను పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. జగిత్యాల లో మెడికల్ కాలేజ్ ను చూస్తే సంతోషంగా ఉందని అన్నారు. జిల్లా కేంద్రంలోని ఉర్దూ పాఠశాల సమస్యని పరిష్కరిస్తాని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు. నేను బ్యాటింగ్ ఎంత స్పీడ్ గా చేస్తానో నేను మంత్రిగా అలానే పని చేస్తానని అన్నారు. జగిత్యాలలో మైనార్టీ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని మంత్రి అజారుద్దీన్ హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోనే క్రీడాకారులకు సైతం జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగే విధంగా తనవంతుగా కృషి చేస్తానని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. జగిత్యాల జిల్లాలోని మైనార్టీ సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి మంత్రి అజారుద్దీన్ కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా కోరారు. క్రీడకారునిగా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన అజారుద్దీన్ తెలంగాణ రాష్ట్ర ప్రజల సేవ చేయడానికి రాజకీయాల్లోకి రావడం చాలా సంతోషమని మంత్రి అడ్లూరి అన్నారు. క్రీడాకారులకు కులం, మతం ఉండదని మంత్రి తెలిపారు. అజారుద్దీన్ మంత్రిగా రాణించి అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ప్రాజెక్ట్ ల నిర్మాణం జరిగిందని జగిత్యాల జిల్లా వ్యవసాయానికి మారుపేరుగా మారడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## రైతు బిడ్డగా రైతులతో కలిసి చెరువు పూడికల పనుల్లో అడుగులు కలిపిన వంగ రాజేశ్వర్ రెడ్డి గారు,ఉపాధి హామీ కూలీలు మరియు రైతుల శ్రమను ప్రత్యక్షంగా అనుభవిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు.”

**అక్షర కలం సిద్దిపేట జూన్ 02:**

నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలు, రైతులు మరియు గ్రామ



ప్రజలను వంగ రాజేశ్వర్ రెడ్డి ప్రత్యక్షంగా కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం నెలకొన్న తీవ్రమైన ఎండల నేపథ్యంలో పనుల్లో నిమగ్నమైన రైతులు, కూలీలు ఎండ తీవ్రతకు గురికాకుండా ఉండేందుకు వారికి మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, ఎండల సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.ప్రజల మధ్యకు వెళ్లి వారి అవసరాలను గుర్తించి సహాయం చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తిప్పని రమేష్ మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్ రెడ్డి మాజీ ఎంపీటీసీ ఓజాల్ మరియు సంతోష్ నగర్ సర్పంచ్ సరోజన నాయక్ నాయకులు గ్రామ పెద్దలు, రైతులు, ఉపాధి హామీ కూలీలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు ఘన నివాళి : బీఎస్పీ


**అక్షర కలం సిద్దిపేట, జూన్ 02:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేటలోని రంగదాంపల్లి అమరవీరుల స్తూపం వద్ద బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా పార్టీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి ఢ జిల్లా నాయకులు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, యువకులు, ప్రజలు చేసిన పోరాటాలు రాష్ట్ర ఆవిర్భావానికి పునాది వేశాయని అన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ప్రజా సంక్షేమం సాధించే దిశగా ప్రభుత్వాలు పనిచేయాలని కోరారు. అనంతరం అమరవీరుల స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు.తెలంగాణ రాష్ట్రం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధించేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సిద్దిపేట జిల్లా కమిటీ అధ్యక్షులు పుల్లూరు ఉమేష్, ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేశం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొండనోళ్ళ నరేష్, నాయకులు,జిల్లా బి వి ఫ్ నాగరాజు, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి కెత్తోజి వినోద్ చారి, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షులు సంపత్, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు కొమ్ము చంద్రం,ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కనకప్రసాద్, లింగం,ప్రశాంత్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట





# పంజాబ్ యంగ్ ప్లేయర్లపై యువీ ఫైర్!

2026 ఐపీఎల్? నుంచి పంజాబ్ కింగ్స్ అనూహ్య రీతిలో నిష్క్రమించింది. తొలి ఏడు మ్యాచ్?ల్లో ఓటమి ఎరుగని ఆ జట్టు, సెకండ్ హాఫ్?లో ఘోర ప్రదర్శనతో వరుసగా ఆరు మ్యాచ్?ల్లో ఓడింది. ఎట్టకేలకు చివరి లీగ్ మ్యాచ్? నెగ్గినా ప్లేఆఫ్స్? చేరకుండానే ఇంటిబాట పట్టింది. దీంతో ఆ జట్టు వివాదాల్లో నిలిచింది. ప్లేయర్లపై, ఫ్రాంచైజీపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో లీగ్ స్టేజ్ ముగిసిన తర్వాత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ పంజాబ్ యువ ఆటగాళ్లపై చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్?గా మారాయి. జట్టుకు చెందిన పలువురు ఆటగాళ్లను 'చెప్పులతో కొట్టే సమయం వచ్చింది' అని అన్నాడు. ఈ సీజన్?లో పంజాబ్ తమ చివరి మ్యాచ్ లఖ్?నవూతో ఆడింది. ఈ మ్యాచ్? అనంతరం పంజాబ్ కింగ్స్ ఆటగాడు హర్‌ప్రీత్ బ్రార్ తన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశాడు. ఆ పోస్ట్‌లో హర్?ప్రీత్?కు ఇరువైపులా బౌలర్ అర్షదీప్ సింగ్, ఓపెనింగ్ బ్యాటర్ ప్రియాంశ్ ఆర్య కూడా కూర్చొని ఉన్నారు.

# పద్మశ్రీ పురస్కారంతో మెరిసిన హర్మన్‌ప్రీత్ కౌర్

భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం, మే 25, 2026న పద్మశ్రీ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో, దేశ క్రికెట్‌కు ఆమె చేసిన విశేష కృషికి ఈ ఉన్నత గౌరవం దక్కింది. ఆమె నాయకత్వంలోనే గత నవంబర్‌లో భారత మహిళల జట్టు స్వదేశంలో ప్రపంచకప్‌ను గెలిచి చారిత్రక విజయాన్ని అందుకుంది. ఈ విజయంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ప్రతిష్టాత్మక అవార్డును స్వీకరించడానికి క్రీమ్ రంగు సంప్రదాయ దుస్తులలో హాజరైన ఆమె అందరి దృష్టిని ఆకర్షించారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన మొదటి పౌర పురస్కారాల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి రెండు పద్మ విభూషణ్‌లు, ఆరు పద్మ భూషణ్‌లు, 58 పద్మశ్రీ అవార్డులను అందించారు. 2026 సంవత్సరానికి మొత్తం 131 పద్మ పురస్కారాలకు కేంద్రం ఆమోదం లభించింది. వీటిలో ఐదు పద్మ విభూషణ్‌లు, 13 పద్మ భూషణ్‌లు, 113 పద్మశ్రీలు ఉన్నాయి. మిగిలిన గ్రహీతలను రెండో విడతలో సత్కరించనున్నారు.క్రీడా రంగం నుండి హర్మన్‌ప్రీత్ కౌర్ తో సహా పలువురు ప్రముఖులకు పద్మ పురస్కారాలు లభించాయి; భారత పురుషుల క్రికెట్ కెప్టెన్ రోహిత్ శర్మకు కూడా పద్మశ్రీ లభించినా హాజరు కాలేదు. టెన్నిస్ దిగ్గజం విజయ్ అమృత్‌రాజ్‌కు పద్మభూషణ్; బల్‌దేవ్ సింగ్, భగవాన్‌దాస్ రాయ్‌క్వార్, కె. పంజనీవేల్, ప్రవీణ్ కుమార్, సవితా పునియాకు పద్మశ్రీలను అందించారు.హర్మన్‌ప్రీత్ కౌర్ తన తరం అత్యంత డైనమిక్, ప్రభావవంతమైన క్రికెటర్లలో ఒకరిగా నిలిచారు. ఆమె నాయకత్వ పటిమ భారత మహిళల క్రికెట్‌ను సరికొత్త శిఖరాలకు చేర్చింది. గత జనవరిలో ఈ అవార్డుకు ఎంపికైన ఆమె, తన విశేషమైన కెరీర్‌లో మరో మైలురాయిని అధిగమించారు.


# సీఎస్కే జట్టులోకి హార్దిక్ పాండ్యా?

ఐపీఎల్ 2026 సీజన్లో ముంబై ఇండియన్స్ జట్టు ప్రదర్శన ఘోరంగా నిరాశపరిచింది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై జట్టు ఈ సీజన్ లీగ్ దశలో నిలకడైన ఆటతీరును ప్రదర్శించలేకపోయింది. రాజస్థాన్ రాయల్స్ జట్టు తమ చివరి గ్రూప్ మ్యాచ్‌లో కూడా ఓడిపోవడంతో ముంబై జట్టు ఆడిన 14 మ్యాచ్‌లలో కేవలం 4 విజయాలతో పాయింట్ల పట్టికలో 9వ స్థానానికి పరిమితమైంది. కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు కూడా ఈ సీజన్ ఓ పీడకలలా సాగింది. ఒకవైపు గాయాలు మరోవైపు పేలవమైన ఫామ్‌తో హార్దిక్ పాండ్యా తీవ్రంగా సతమతమయ్యాడు. ఈ సీజన్ ముగిసిన తర్వాత హార్దిక్‌ను ముంబై జట్టు ట్రేడింగ్ ద్వారా వేరే జట్టుకు పంపించబోతోందనే వార్తలు కూడా జోరుగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హార్దిక్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక ఫోటో నెటిజన్లలో తీవ్ర చర్చకు దారితీసింది.హార్దిక్ పాండ్యా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ ఇంట్రెస్టింగ్ ఫోటోను పంచుకున్నాడు. ఆ ఫోటోలో ఒక లాప్‌టాప్, ఒక నోట్‌బుక్, ఒక పెన్ , హార్దిక్ మొబైల్ ఫోన్ ఉన్నాయి. అయితే ఈ ఫోటోలో క్రికెట్ అభిమానుల కళ్లు నేరుగా హార్దిక్ మొబైల్ స్క్రీన్‌పై పడ్డాయి. ఆ ఫోన్ డిస్‌ప్లేపై సమయం “07:07” అని చూపిస్తోంది. ఈ నంబర్‌ను చూడటమే ఆలస్యం.. సోషల్ మీడియా యూజర్లు దీనికి టీమిండియా లెజెండ్ మహేంద్ర సింగ్ ధోనీతో లింక్ పెట్టడం ప్రారంభించారు. క్రికెట్ ప్రపంచంలో '7' అనే నంబర్ ధోనీ జెర్సీ నంబర్‌గా ఎంతటి గుర్తింపు తెచ్చుకుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సోషల్ మీడియా 7 నంబర్ అనగానే 'తలా ఫర్ ఏ రీజన్” ట్రెండ్ ఎంతలా వైరల్ అవుతుందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు హార్దిక్ ఫోన్‌లో సరిగ్గా 7 గంటల 7 నిమిషాలు ఉన్నప్పుడు స్క్రీన్‌షాట్ తీసి పోస్ట్ చేయడంతో.. ఇదంతా ధోనీ కోసమేనని నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. పైగా వచ్చే సీజన్‌లో హార్దిక్ పాండ్యా ముంబైని వీడి, ధోనీ మెంటార్‌గా ఉన్న సీఎస్కే(చెన్నై సూపర్ కింగ్స్) జట్టులోకి మారబోతున్నాడనే హింట్ ఇవ్వడానికే ఈ పోస్ట్ పెట్టాడంటూ కొందరు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఈ చర్చలపై హార్దిక్ కానీ, ముంబై యాజమాన్యం కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన ఇవ్వలేదు. మరోవైపు ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్ ఈ సీజన్ వైఫల్యంపై స్పందిస్తూ.. హార్దిక్ పాండ్యా భవిష్యత్తుపై ఇప్పుడే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. “ప్రస్తుతం జట్టు ప్రదర్శనపై పోస్టుమార్టమ్ చేయడానికి ఇది సరైన సమయం కాదు. ఇప్పుడు ఏ నిర్ణయం తీసుకున్నా అది భావోద్వేగాలతో కూడుకున్నది అవుతుంది. ఎక్కడ తప్పు జరిగిందో ప్రశాంతంగా కూర్చుని ఆలోచించడానికి ప్రతి ఒక్కరికీ కొంత సమయం, స్పేస్ కావాలి. అప్పుడే మేనేజ్మెంట్ పరంగా సరైన నిర్ణయాలు తీసుకోగలం.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA





# పెద్దిలో స్పోర్ట్స్‌కే ప్రాధాన్యం హీరో రామ్‌చరణ్

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'పెద్ది' జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని విడుదల దగ్గర పడుతుందడడంతో సోషల్ మీడియాలో రోజుకో వార్త వైరల్ అవుతోంది. 'జగదేకవీరుడు అతిలోకసుందరి'లోని సూపర్ హిట్ సాంగ్ 'అబ్బనీ తియ్యనీ దెబ్బ'ను ఇందులో రీక్రియేట్ చేశారని జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రామ్ చరణ్ దీనిపై స్పందించారు. మీరు కొన్ని విషయాలు బిగ్‌స్క్రీన్ మీద చూసి తెలుసుకోవాలి. మేం ఆ పాటను రీక్రియేట్ చేయలేదు. కథకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. అలాంటివి అన్నీ యాడ్ చేస్తే ఇది మరీ కమర్షియల్ సినిమా అవుతుంది. అది ఐకానిక్ సాంగ్' అని చరణ్ అన్నారు. ఇక 'పెద్ది' గురించి మాట్లాడుతూ.. 'క్రీడలపై పూర్తి ఫోకస్‌తో ఉంటూ వాటికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే వాళ్లు దీన్ని కచ్చితంగా చూడాలి. థియేటర్ నుంచి భావోద్వేగంతో బయటకు వస్తారు. వీక్ మైండ్ ఉన్నవాళ్లు కూడా చాలా స్ట్రాంగా ఆలోచించడం ప్రారంభిస్తారు. జీవితంలో అత్యంత కష్టమైన సమయాలను ఎలా ఎదుర్కోవాలో అనేదానిపై స్పష్టమైన ఆలోచన వస్తుంది.

# శరవేగంగా ప్రభాస్ స్పిరిట్ షూటింగ్

## నగరంలోని విమల్ థియేటర్ వద్ద కొంత షూట్ కోసం యత్నాలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాల్లో 'స్పిరిట్' ఒకటి. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్ కెరీర్‌లోనే అత్యంత ఇంటెన్స్ పాత్రల్లో ఒకటిగా భావిస్తున్న ఈ చిత్రంలో ఆయన పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతుండగా, తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభం కావడం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. సినిమా తాజా షెడ్యూల్ కోసం చిత్రబృందం హైదరాబాద్‌లోని బాలానగర్ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ విమల్ థియేటర్‌ను ఎంపిక చేసింది. దాదాపు నాలుగు దశాబ్దాలకుపైగా చరిత్ర కలిగిన ఈ థియేటర్ నగరంలోని ప్రముఖ సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఎన్నో సూపర్ హిట్ సినిమాలకు సాక్ష్యంగా నిలిచిన ఈ థియేటర్ ఇప్పుడు 'స్పిరిట్' షూటింగ్‌కు వేదికగా మారింది. ఈ ప్రత్యేక షెడ్యూల్‌లో కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ కూడా ఈ షూట్‌లో పాల్గొననున్నారని సమాచారం. ఆయన థియేటర్‌కు రానున్నారనే వార్త బయటకు రావడంతో అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుంటున్నారు. షూటింగ్ ప్రదేశం చుట్టూ అభిమానుల రద్దీ పెరగడంతో చిత్ర యూనిట్ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసింది. పోలీసుల సహకారంతో జనసందోహాన్ని నియంత్రించే చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 'స్పిరిట్' చిత్రాన్ని సందీప్ రెడ్డి వంగా తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రూపొందిస్తున్నారు. యాక్షన్, ఎమోషన్, క్రైమ్ డ్రామా అంశాల కలయికతో ఈ కథ రూపొందుతున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ప్రభాస్‌ను ఇప్పటివరకు చూడని కొత్త కోణంలో ఈ సినిమాలో చూపించబోతున్నారనే ప్రచారం అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ నటి త్రిప్తి దిమ్రి నటిస్తోంది. 'యానిమల్' తర్వాత సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ఆమె నటిస్తున్న మరో చిత్రం కావడం విశేషం. మరోవైపు ప్రముఖ నటుడు వివేక్ ఒబెరాయ్ ఈ సినిమాలో ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. ఇది ఆయనకు టాలీవుడ్‌లో పూర్తి స్థాయి తొలి భారీ ప్రాజెక్ట్‌గా చెప్పుకోవచ్చు. అలాగే కాంచన, ఐశ్వర్య దేశాయ్ తదితరులు కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# రేపటి నుండి గ్రామసభలు - సిఎస్ రామకృష్ణారావు

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను





ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి డిజిపి సి.వి ఆనంద్‌తో కలిసి ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నోడల్ అధికారిని నియమించి, నిర్దేశిత తేదీల్లో సభలు విజయవంతం చేయాలి. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్ ), బాల్య వివాహాల నిర్మూలన, రోడ్డు భద్రత, మహిళల భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించాలి. రైతులు పంటల మార్పిడి దిశగా అడుగులు వేసేలా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు అవగాహన కల్పించాలి. జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విస్తృతంగా మొక్కలు నాటాలి. ఘన వ్యర్థాల నిర్వహణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలి. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. విపత్తు నిర్వహణ బృందాలు అప్రమత్తంగా ఉండాలి. ఆగస్టు 1 వరకు ముందస్తు తాగునీటి ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్‌డిఓ వై. అశోక్ రెడ్డి, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## బట్టలు ఆరేస్తూ విద్యుత్ షాక్‌తో వివాహిత మృతి

**అక్షర కలం : చిట్యాల**



నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ 1వ వార్డు శివనేనిగూడెం లో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మన్నబోయిన పావని (28) అనే వివాహిత మృతిచెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పావని తన ఇంటి వద్ద దండంపై బట్టలు ఆరేస్తుండగా అనుకోకుండా విద్యుత్ ప్రవాహానికి గురైంది. తీవ్రంగా షాక్ తగలడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలింది. గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే 106 ఫోన్ చేయగా అప్పటికే అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వివాహిత అకాల మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటన స్థానికంగా విషాద ఛాయలు అలుముకునేలా చేసింది. పావని మృతిపై స్థానిక ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



**అక్షరకలం వలిగొండ**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కొండాపురం గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొప్పుల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకొని వారికి నివాళులర్పించారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల మహేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ సుభద్ర, అనూష, వనిత, మీన, సంపత్ రెడ్డి, పంచాక్షరి, సుభాష్ మరియు మహిళలు గ్రామ ప్రజల పాల్గొన్నారు.

**ఆత్మకూరు మండలంలో....**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలంలోని సర్వపల్లి, పారుపల్లి, తిమ్మాపురం గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, దయ్యాల మాధవి శ్రీనివాస్, కోసన లక్ష్మీ కిష్టయ్య ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరవై ఏళ్ల కళా సాకారం కావడంలో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ తల్లికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యవసర సరుకులు అందజేసిన స్థానిక సర్పంచులు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్లు,వార్డ్ మెంబర్స్, అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.

## రోడ్డున పడ్డామంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇంటి ముందే రైతుల ధర్నా




**అక్షరకలం కోదాడ**

కోదాడ సమీపంలోని శ్రీరంగపురంలో ఇరిగేలా జితేందర్ రెడ్డి చేతిలో మోసపోయమని బాధితులు మంగళవారం ఆందోళన బాట పట్టారు. తమకు రావాల్సిన సుమారు 11 కోట్ల రూపాయల అప్పులను తక్షణమే ఇప్పించాలంటూ సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారి జితేందర్ రెడ్డి ఇంటి ఎదుట టెంట్ వేసి బైఠాయించారు. వ్యవసాయ పెట్టుబడుల కోసం, పిల్లల పెళ్లిళ్ల కోసం దాచుకున్న డబ్బులు తిరిగి రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మా డబ్బులు మాకు ఇప్పించే వరకు ఈ టెంట్ తీసేది లేదు ఇక్కడి నుంచి కదిలేదే లేదు అని ఆందోళన చేపట్టారు. నమ్మి అప్పులు ఇస్తే, చివరకు చేతులెత్తేసి ఐపీ (దివాలా) నోటీసులు పంపడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెక్కలు ముక్కలు చేసుకుని దాచుకున్న సొమ్ము పోవడంతో తాము రోడ్డున పడ్డామని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. నిందితుల నుంచి సొమ్మును రికవరీ చేసి, తమకు తక్షణమే న్యాయం చేయాలని బాధితులు పోలీస్ అధికారులను వేడుకుంటున్నారు. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధితులకు సర్దిచెప్పి అక్కడ నుంచి పంపించి వేశారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అక్షరకలం కోదాడ**



కోదాడ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పట్టణ ప్రజలకు, మున్సిపల్ కౌన్సిలర్లకు, సిబ్బందికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చిందని ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో కోదాడ పట్టణం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని స్పష్టం చేశారు. మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారంతో మౌలిక వసతుల కల్పనతో పాటు పట్టణ సుందరీకరణకు మున్సిపల్ పాలకమండలి నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో పట్టణాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ పెంటయ్య సేవలు అభినందనీయం

**అక్షరకలం కోదాడ**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ పట్టణంలోని తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో వేడుకలు ఘనంగా జరిగాయి. సంఘం అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మూగజీవాలకు విశిష్ట సేవలు అందిస్తున్న వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. పెంటయ్యను సంఘం పక్షాన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ డాక్టర్ పెంటయ్య ఒక జాతీయ అవార్డు, మూడు రాష్ట్ర అవార్డులతో పాటు 14 జిల్లా అవార్డులు అందుకోవడం ఆయన నిరంతర కృషికి నిదర్శనమన్నారు. మానవ వైద్యుల సహకారంతో పశువులకు అరుదైన శస్త్రచికిత్సలు చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. సమాజంలో పశువుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని, పశుగ్రాసం, మేత విషయంలో రైతులు జాగ్రత్తలు వహించాలని డాక్టర్ పెంటయ్య కోరారు. ఈ కార్యక్రమములో కోదాడ యూనిట్ కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షులు వరకాల జానయ్య, ఉపాధ్యక్షులు గులాం యస్థని, భ్రమరాంబ,హాజీ నాయక్, జగిని శంభయ్య, తిరుపతమ్మ, బాలేమియా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**అక్షర కలం,(చౌటుప్పల్):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సంస్థాన్ నారాయణపురం మండలంలోని కొత్తగూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలు వెలకట్టలేవని కొనియాడారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తువులు పంపిణీ చేసి, సిబ్బందికి గ్రామ ప్రజలకు,వివిధ పార్టీల నాయకులకు,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాచకొండ సాలమ్మ,పంచాయతీ కార్యదర్శి గంగారం,వార్డు మెంబర్లు,వివిధ పార్టీల నాయకులు, ,పాల్గొన్నారు.

## లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి -కలెక్టర్ చంద్రశేఖర్

**అక్షరకలం నల్గొండ**

రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, ఆశయాల కనుగుణంగా తెలంగాణ అవతరణ ఉద్దేశాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన జిల్లా పరిషత్, కలెక్టరేట్, డీసీసీబీ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందినప్పుడే రాష్ట్ర అవతరణ ఉద్దేశం నెరవేరుతుందని, ఇందుకోసం ఉద్యోగులందరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. అలాగే, నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వై. అశోక్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఆర్వో దశరథ నాయక్, కలెక్టరేట్ ఏఓ మోతిలాల్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఫైర్

### అవన్నీ సినిమా డైలాగులు.. మోడీ రాసిచ్చిన స్క్రిప్ట్



**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ మాటలన్నీ శూన్యంలో మాట్లాడుతున్నట్టు ఉన్నాయని, కేవలం సినిమా డైలాగులకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. నల్గొండలో మీడియాతో మాట్లాడిన జగదీష్ రెడ్డి.. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను పూర్తిగా కొట్టిపారేశారు. పవన్‌ను అసలు ఎవరు అడ్డుకున్నారు? ఎవరు ఏమన్నారో ఆయన చెప్పడం లేదు. కనీసం పేర్లు కూడా ప్రస్తావించకుండా గాల్లో మాట్లాడటం సరికాదు. ఇదంతా ఒక పెద్ద డ్రామా. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న అసలు సమస్యలను పక్కదారి పట్టించడానికే ఈ విధమైన డ్రామాలు నడుపుతున్నారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ ఇక్కడే ఉండి బాగుపడ్డారు. తెలంగాణ ప్రజల బిక్షతోనే ఆయన ఈ స్థాయికి వచ్చారని అన్నారు. ఇక్కడే ఆస్తులు కూడబెట్టుకుని, ఇక్కడే రాజకీయ ఓనమాలు నేర్చుకున్నారని పేర్కొన్నారు. అలాంటిది మళ్లీ ఇక్కడికే వచ్చి ఏవేవో మాట్లాడటం ముమ్మాటికీ ట్రాష్ అని అన్నారు. నువ్వు గతంలో కూడా ఇక్కడ పోటీ చేశావు కదా.. అప్పుడు ఎన్ని ఓట్లు వచ్చాయో ఒకసారి ఆలోచించుకో. మళ్లీ ఇప్పుడు వచ్చి 'వస్తా, పొడుస్తా' అంటే ఇక్కడ ఎవ్వడూ నమ్మడని ఎద్దేవ చేశారు. పవన్ కళ్యాణ్ సొంతంగా మాట్లాడటం లేదు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాసిచ్చిన స్క్రిప్ట్‌ను ఇక్కడ చదువుతున్నారు. తెలంగాణ ఏర్పాటును అవహేళన చేసిన మోడీ, నువ్వు మాకు ఒక్కటే. నిన్ను చూస్తుంటే మోడీ ఏజెంట్‌లా అనిపిస్తోంది." ?తస్మత్ జాగ్రత్త అని హెచ్చరించారు. తెలంగాణ గురించి మాట్లాడేటప్పుడు పవన్ కళ్యాణ్ చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే ఇక్కడి ప్రజలు చూస్తూ ఊరుకోరు. తస్మత్ జాగ్రత్త!" అని జగదీష్ రెడ్డి హెచ్చరించారు.

## నందికొండ మున్సిపాలిటీలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

### తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు కౌన్సిలర్ల గైర్హాజరు ...

**అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ**



నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మున్సిపల్ కమిషనర్ సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ బడుగు మానస జాతీయ జెండాను ఎగరవేశారు, ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ అధికారిక వేడుకల్లో కొందరు కౌన్సిలర్లు పాల్గొనకపోవడం ప్రజా ప్రతినిధుల ప్రవర్తన బాధ్యతారాహిత్యం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమై0ది,
వెక్కిరించిన ప్రోక్సి సంస్కృతి, మహిళా కౌన్సిలర్ల బదులు భర్తల హాజరు
ప్రజాస్వామ్యంలో మహిళలకు చట్టసభలు స్థానిక సంస్థల్లో ప్రాధాన్యత పెంచేందుకు ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పిస్తే నందికొండ మున్సిపాలిటీలో మాత్రం పాత రోత పద్ధతులే పునరావృత్తమయ్యాయి, అధికారిక వేడుకకు హాజరు కావాల్సిన మహిళా కౌన్సి లర్ లు గైర్హాజరు కాగా వారి స్థానంలో వారి భర్తలు మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలు ఓట్లేసి గెలిపించింది మహిళా ప్రజాప్రతినిధులను లేక వారి భర్తలను అనే ప్రశ్న ఇక్కడ ఉద్భవించింది ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులే హాజరు కావలసిన చోట వారి భర్తలు షాడో లీడర్లుగా చలామణి అవ్వడంపై స్థానికులు, ప్రజా సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

కౌన్సిలర్ల గైర్హాజరి-- బాధ్యత ఎటు పోయింది?

రాష్ట్ర పండుగగా జరుపుకునే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కొందరు కౌన్సిలర్లు పూర్తిగా గైర్హాజరయ్యారు, ప్రజా సమస్యలను పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధులు కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవ ప్రాముఖ్యతను కూడా గౌరవించకుండా హాజరు కావడం వారి బాధ్యతరాహిత్యానికి అద్దం పడుతుంది. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ కౌన్సిలర్ లు, కొత్తగా ఎన్నికైన కో ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అమరుల త్యాగఫలమే తెలంగాణ

## నల్లగొండలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని,



13వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో



అమరవీరుల త్యాగఫలితంగానే 60 ఏళ్ల ప్రత్యేక రాష్ట్ర కల సాకారమైందని ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న 99 రోజుల ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సాధించిన వివిధ శాఖల అభివృద్ధి వివరాలను మంత్రి వెల్లడించారు. జిల్లాలో మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో 10.83 కోట్ల ఉచిత ప్రయాణాల ద్వారా రూ.508.85 కోట్ల లబ్ధి చేకూరింది. అలాగే రూ.500 కే గ్యాస్ సిలిండర్ పథకం కింద రూ.44.12 కోట్ల సబ్సిడీ అందించారు.? యాసంగి (2025-26) సీజన్ లో 7,24,033 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపిన జిల్లా కలెక్టర్ ను మంత్రి అభినందించారు. 48 గంటల్లోనే రూ.1223.88 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు.? జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద 2,33,981 మంది రైతులకు రూ.2004.83 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. 2.51 లక్షల మందికి జీరో విద్యుత్ బిల్లులు జారీ చేశారు. మొదటి విడతలో మంజూరైన 18,837 ఇందిరమ్మ ఇండ్లకు గాను ఇప్పటివరకు రూ.275 కోట్లు చెల్లించారు. రెండవ విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 2,000 ఇండ్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ హెడ్ రీచ్ పనులకు రూ.1800 కోట్లు, ఏఎంఆర్ ఎస్ఎల్బిసి ప్రాజెక్టుకు రూ.496 కోట్లు మంజూరయ్యాయి. రహదారుల విస్తరణ పనుల కోసం జిల్లాలో దాదాపు రూ.2,400 కోట్లకు పైగా నిధులు కేటాయించారు.? నల్లగొండలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మిస్తున్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం ద్వారా 11,388 మంది లబ్ధి పొందారు. 4 యూనిట్లలో వాణిజ్య విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైంది. మిగిలిన ఒక యూనిట్ పనులు 2026 జూలై నాటికి పూర్తవుతాయి. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి కృషి చేసిన అధికార యంత్రాంగానికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, పోలీస్ సేవ పథకాలు అందజేశారు. అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి పట్టాలను, మెప్మా ద్వారా రూ.6 కోట్ల 46 లక్షల 50 వేల రూపాయల చెక్కును, స్త్రీ నిధి రుణాలను పంపిణీ చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రగతి శకటాల ప్రదర్శన, స్టాళ్లు మరియు విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయాన్ని మోడల్ దేవాలయంగా తీర్చిదిద్దుతాం - మంత్రి కోమటిరెడ్డి



అక్షరకలం నల్గొండ

నల్గొండ జిల్లా కనగల్ మండలం, ధర్వేశిపురంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం ఆలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.50 కోట్ల కేంద్ర నిధులతో నల్గొండ నుండి ధర్వేశిపురం వరకు రహదారి పనులు రేపటి నుంచే ప్రారంభమవుతాయి. అలాగే రూ.239 కోట్లతో ధర్వేశిపురం మీదుగా డిండి వరకు హ్యాం రోడ్డు నిర్మిస్తాం. దేవాలయ అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించగా, ఇప్పటికే రూ.5 కోట్లతో పనులు జరిగాయి. మిగిలిన రూ.5 కోట్లతో ఆలయాన్ని పూర్తిగా పునర్నిర్మిస్తామని తెలిపారు. ధర్వేశిపురం పరిసర ప్రాంతాల్లో ఒక పెద్ద పరిశ్రమ (ఇండస్ట్రీ) ఏర్పాటు చేసే ఆలోచన ఉంది. త్వరలోనే ముఖ్యమంత్రిని ఇక్కడికి తీసుకువస్తాం. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం. రాబోయే రెండేళ్లలో ఎస్ఎల్ బీసీ సొరంగం పూర్తయితే రెండు పంటలకు నీళ్లు అందుతాయి. రూ.900 కోట్లతో నల్గొండ చుట్టూ రింగ్ రోడ్డు, తాగునీటి ట్యాంకులు, కార్పొరేట్ స్థాయిలో బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చేపట్టామని తెలిపారు. అనంతరం చైర్మన్ సిహెచ్. వెంకట్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డీఎస్పీ శివరాం రెడ్డి, తహసిల్దార్ పద్మ, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ఈవో పాల్గొన్నారు.

## 7 లోపు గురుకులాల్లో చేరాలి - జోనల్ ఆఫీసర్ విద్యారాణి

అక్షరకలం నల్గొండ



రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ పరిధిలోని కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో సీట్లు పొందిన విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు ఈ నెల 7వ తేదీ చివరి గడువు అని జోనల్ అధికారిణి శ్రీమతి విద్యారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే గురుకుల ఇంటర్ ప్రవేశ పరీక్ష ఫలితాలను అధికారికంగా విడుదల చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచి, సీట్లు సాధించిన విద్యార్థులు నిర్దేశిత గడువులోగా తమ ప్రవేశాలను ఖరారు చేసుకోవాలని సూచించారు. అర్హులైన విద్యార్థులు తమకు సీటు లభించిన సంబంధిత గురుకుల కళాశాలల్లో జూన్ 7వ తేదీ లోపు అవసరమైన అన్ని రకాల అసలు ధ్రువీకరణ పత్రాలు, జిరాక్స్ ప్రతులతో స్వయంగా హాజరై జాయిన్ కావాలని కోరారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే వారికి ఎలాంటి ప్రాధాన్యత ఉండదని, సీటు పొందిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జోనల్ ఆఫీసర్ విద్యారాణి స్పష్టం చేశారు.

## కేసీఆర్ హయాంలోనే కోటి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

---మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

----రాకేష్ రెడ్డి ఈ క్లాస్సెస్' యాప్ ప్రారంభం

అక్షరకలం నల్గొండ

వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతకు ఉపయోగపడేలా రూపొందించిన 'రాకేష్ రెడ్డి ఈ క్లాస్సెస్ ' యాప్‌ను నల్గొండ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, రవీంద్ర కుమార్, మాజీ ఎంపీ లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రకాల పరీక్షలకు ఒకే చోట పరిష్కారం దొరికేలా ఈ యాప్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు. నిరుద్యోగులు, యువత తమ ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం సాగే పోరాటాల్లో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. కేసీఆర్ హయాంలో అద్భుతమైన పారిశ్రామిక, వ్యవసాయ విధానాల ద్వారా కోటి మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి. ఒక్క విద్యుత్ శాఖలోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చాము. ? తెలంగాణ ఏర్పడే నాటికి 1.20 కోట్ల ఎకరాలున్న సాగుభూమి, కేసీఆర్ తెచ్చిన విప్లవాత్మక మార్పులతో 2.10 కోట్ల ఎకరాలకు చేరింది. ? రాష్ట్ర జీఎస్‌డీపీ 3 లక్షల కోట్ల నుండి 15 లక్షల కోట్లకు పెరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల ఉచిత విద్యుత్, ఇంటింటికీ తాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌దే. నేటి సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణపై ప్రేమ లేదు. రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున ఎండ ఎక్కువగా ఉందనే నెపంతో కేవలం 10 నిమిషాలకే ప్రసంగం ముగించి వెళ్లిపోవడం ఆయన అజ్ఞానానికి, బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా కేసీఆర్ ప్రవేశపెట్టినలాంటి ప్రజా సంక్షేమ పథకాలు లేవని తేల్చి చెప్పారు.




## కొండ భీమనపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

అక్షరకలం దేవరకొండ



గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల కంటి సమస్యలను తీర్చేందుకు ప్రముఖ శంకర్ నేత్రాలయం, ఎం.వి.ఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కొండ భీమనపల్లి గ్రామంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.వి.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మునుకుంట్ల వెంకట్ రెడ్డి, మునుకుంట్ల తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ... కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న నిరుపేదల కోసమే ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, పరిసర ప్రాంతాల వారు ఈ అవకాశాన్ని పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బుధవారం (రేపు) అధికారికంగా నిర్వహించబోయే ప్రధాన కార్యక్రమంలో పలువురు ముఖ్యులు, ప్రముఖులు పాల్గొంటారని వారు వెల్లడించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్నారైలు భువనేష్ భుజాల, ఏటీఏ మాజీ అధ్యక్షుడు ప్రవీణ్ పాల్ రెడ్డి, వినయ్‌లతో పాటు మాజీ సర్పంచ్ మునికుంట్ల విద్యావతి వెంకటరెడ్డి, మునుకుంట్ల తిరుమల్ రెడ్డి, ఎం.వి.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మునికుంట్ల వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీను రామ్ రెడ్డి మరియు స్థానిక నేతలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పసుపుల గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం విజయవంతం ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,02)

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నర్మద రవికుమార్ గౌడ్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉపసర్పంచ్‌లు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘం సభ్యులు మరియు సంబంధిత



అధికారుల సహకారానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జాతీయ గీతం మరియు రాష్ట్ర గీతాల పాడటం, సాంస్కృతిక ప్రదర్శనలు మరియు స్వచ్ఛత ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. గ్రామసముదాయం ఘనంగా పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించింది.

## ఉద్యాన పంటలతోనే రైతుల ఆదాయం పెంపు: తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజి రెడ్డి

అక్షర కలం హైదరాబాద్

గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని జిల్లాలలో రైతుల తలసరి ఆదాయం ఎక్కువగా ఉండడానికి ప్రధాన కారణం ఉద్యాన పంటల సాగేనని, అదే భూమికగా రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు పెంపుతో రైతుల తలసరి ఆదాయం పెరుగుతుందని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజి రెడ్డి



అన్నారు. ములుగులోని వర్సిటీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్ మెరుగుపరుచుకుంటే మెరుగైన భవిష్యత్తు ఉంటుందని అన్నారు. వారానికి రెండు రోజులు విద్యార్థులు నేరుగా రైతుల పొలాల్లోనే ఉండటం వల్ల పూర్తిస్థాయిలో సాగులో మెలకువలు నేర్చుకుంటారని, తద్వారా నైపుణ్యత పెరుగుతుందని అన్నారు. శాస్త్రవేత్తలు, విద్యార్థులు గ్రామాలను దత్తత తీసుకొని వాటి అభివృద్ధి చేయంగా పని చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ రాజి రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో కొండ లక్ష్మణ్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి సత్కరించారు. జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్, డీన్ ఆఫ్ హార్టికల్చర్ మరియు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్. జె. చీనా నాయక్, యూనివర్సిటీ కన్సల్టెంట్ డాక్టర్ కె. వీరాంజనేయులు, డాక్టర్ జి పి సునందిని, పరిశోధన సంచాలకులు డా.డి.లక్ష్మీనారాయణ, యూనివర్సిటీ లైబ్రేరియన్ డా.ఎం. రాజశేఖర్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎన్. శ్రీనివాసన్, టెక్నికల్ సెక్రటరీ డా. పిడిగం సైదయ్య, ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ డాక్టర్ డి. విజయ మరియు బోధన, బోధనేతర, విద్యార్థులు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇసుక లారీని ఢీకొట్టిన కారు.. దంపతులు మృతి...

అక్షర కలం/ పినపాక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన దంపతులు ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాద ఘటన సిద్దిపేట ప్రాంతంలో చోటుచేసుకుంది. మణుగూరులో రవి గ్రాఫిక్స్ నిర్వహిస్తున్న రవి, ఆయన భార్య సునీత ప్రయాణిస్తున్న కారు ముందున్న ఇసుక లారీని ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రవి, సునీత అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. కారులో ఉన్న వారి కుమారుడు, కోడలు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మణుగూరులో సుపరిచితులైన రవి, సునీత మృతి వార్త తెలిసి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ విషాద ఘటనతో మణుగూరు ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గాయపడిన కుమారుడు, కోడలు చికిత్స పొందుతున్నట్లు సమాచారం. మృతుల కుటుంబానికి పలువురు ప్రముఖులు, స్థానికులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.



## ధైర్యానికి, సంకల్పానికి, పోరాట స్ఫూర్తికి తెలంగాణ ప్రతీక

రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ,

: తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. 'వికసిత్ భారత్' సంకల్పాన్ని సాకారం చేయడంలో భాగంగా.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానానికి, ప్రగతి పథానికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పూర్తి మద్దతునిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. 'ఎక్స్'వేదికగా ప్రధాని మోదీ తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ఒక ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు. 'తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ ప్రజలు తమ సృజనాత్మకతకు, వ్యాపార దృక్పథానికి ప్రసిద్ధులు. ఈ రాష్ట్రం ధైర్యానికి, సంకల్పానికి,పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన గొప్ప చరిత్ర, వైభవోపేతమైన సంస్కృతిని కలిగి ఉంది. వికసిత భారత్ అనే మన స్వప్నాన్ని సాకారం చేసే దిశగా తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించడానికి కట్టుబడి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలూ, విజయాలూ కలగాలని ప్రార్థిస్తున్నాను' అంటూ మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఉత్సాహభరితమైన సంస్కృతి, వారి అద్భుతమైన పారిశ్రామిక స్ఫూర్తితో రాష్ట్రం రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన ప్రగతి శిఖరాలను, సంపదను సాధించి.. దేశ కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేయాలని ఆయన ఆకాంక్షించారు. 2014 జూన్ 2న ఆంధ్రప్రదేశ్ వాయువ్య ప్రాంతం నుండి విడిపోయి, సుదీర్ఘ ప్రజాస్వామ్య పోరాటాల ఫలితంగా భారతదేశంలో సరికొత్త రాష్ట్రంగా తెలంగాణ అవతరించిన సంగతిని ఈ సందర్భంగా జాతీయ మీడియా గుర్తుచేసింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. విశిష్టమైన సంస్కృతి, అద్భుతమైన పారిశ్రామిక నైపుణ్యంతో దేశ గమనంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 02:**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ఇతర ప్రభుత్వ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి ఎఇఇ వీరేశ్ లతో కలిసి ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి హానికారక ప్రభావం కలుగుతుందని, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి, నీరు, జీవ వ్యవస్థలకు నష్టాలు జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి నియమాలు, ప్రత్యామ్నాయ మార్గాలు పాటించాలని, పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ ప్రవేశల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ఫిల్టర్ బెడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుండి 6గురు విద్యార్థులు ఎంపిక




**మందమర్రి, జూన్ 02 అక్షర కలం:**

పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన పిఎంశ్రీ తెలంగాణ మోడల్ పాఠశాల ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన 6గురు విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి, మోడల్ పాఠశాలలో సీట్లు కైవసం చేసుకున్నారు. మోడల్ పాఠశాలలో 6 నుండి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఉచితంగా, నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, ఎంతో శ్రమకోర్చి, కష్టపడి సీట్లు సంపాదించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్య శ్రీనివాస చారి మాట్లాడుతూ, ఈ విజయానికి అహర్నిశలు తోడ్పాటు అందించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలో వేల రూపాయలు వెచ్చించి, విద్యార్థులకు చదువుపించడంతో పాటు మోడల్ పాఠశాలలో సీట్లు సంపాదించడం కోసం ప్రైవేట్ సెంటర్ లను ఆశ్రయించి, ధనాన్ని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకై విద్యార్థుల తల్లిదండ్రులు ధారపోస్తున్నారని, కానీ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, విద్యను అందించడుతో పాఠశాలకు చెందిన 6 గురు విద్యార్థులు మోడల్ పాఠశాలకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు, వారికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్య శ్రీనివాస వారి, ఉపాధ్యాయులు జనగామ ఉమాదేవి, భీంపుత్ర శ్రీనివాస్ జలంపెల్లి, చింతకింది లలిత, గుడివెనక రవి, రమ్మ, మంజుల తదితర పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# జర్నలిస్ట్ కూరకుల గోపి మృతి పట్ల మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి, 'జనంసాక్షి' బ్యూరో ఇన్‌చార్జి, సీనియర్ జర్నలిస్ట్ కూరకుల గోపి ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం తీవ్ర ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గోపి మరణవార్త తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర విచారాన్ని వ్యక్తపరుస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. జర్నలిజం రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గోపి మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని, శోకసంతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిస్ట్ గోపి కుటుంబానికి తాము అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## కష్టమైన విధుల్లో మెరిసిన జానయ్యకు 'కఠిన సేవా పతకం'

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**




ఖమ్మం జిల్లా పోలీసు అధికారికి రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు ప్రతిష్ఠాత్మక పతకాలను ప్రకటించింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం చిన్నతండ గ్రామానికి చెందిన బానోత్ జానయ్య, పోలీసు ఇన్‌స్పెక్టర్‌కు "కఠిన సేవా పతకం" ప్రకటించడం జిల్లాకు గర్వకారణమైంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో విధులు నిర్వహించడం, ఉగ్రవాదం మరియు నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో సేవలందించడం, ఏజెన్సీ ప్రాంతాల్లో ధైర్యసాహసాలతో విధులు నిర్వర్తించడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది. జానయ్యకు ఈ గౌరవం దక్కడం పట్ల చిన్నతండ గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, మిత్రులు, సహచర పోలీసు అధికారులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పాలన: మంత్రి దామోదర రాజనర్సింహ

### అమరవీరుల కుటుంబాలకు ఘన సన్మానం

### స్వయం సహాయక సంఘాలకు రూ.69.19 కోట్ల రుణాల పంపిణీ

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..



తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లాలో సాధించిన ప్రగతిని వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను మంత్రి ఘనంగా సన్మానించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు.విద్యార్థులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సముదాయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు,ఆర్ డి ఓ,ఆయా శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 02:**



జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బహుజన్ కుమార్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర ఏర్పాటులో బహుజన్ సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. ముఖ్యమంత్రి బహన్ కుమారి మాయావతి అధ్యక్షతన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో తెలంగాణ ఏర్పాటుకు అనుకూలంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలన్నారు. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో భాగంగా పార్లమెంట్, రాజ్యసభలలో 21 మంది పార్లమెంట్ సభ్యులు, 18మంది రాజ్యసభ సభ్యులు తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చారన్నారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే పరి పాలన సౌలభ్యం ప్రజాభివృద్ధి సాధ్యమని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని తెలిపారు. రాజ్యాంగాన్ని తన మేనిఫెస్టో గా మలుచుకున్న బహుజన్ సమాజ్ పార్టీతోనే తెలంగాణ బహుజనుల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రజానీకానికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామిళ్ళ మురళి, జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి సంతోష్ కుమార్, చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్, బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దాగం శ్రీనివాస్, మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు బండారు రాజ్ కుమార్, చెన్నూరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్, మంచిర్యాల పట్టణ నాయకులు కుమ్మరి కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు సభలు సమర్ధవంతంగా నిర్వహించాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 02:**




ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 4, 6, 8, 10 తేదీలలో రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో డివిజన్, వార్డు సభలు సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర డిజిపి సివి ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సభల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 4, 6, 8, 10 తేదీలలో గ్రామపంచాయతీలలో, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో డివిజన్, వార్డులలో నిర్వహించనున్న సభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. సభలలో కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించాలని, పర్యావరణ పరిరక్షణపై చర్చించాలని, యాసంగి వరి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలు వేగవంతం చేయాలని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. సభలలో మహిళల రక్షణ, మాదకద్రవ్యాల నివారణ, రహదారి భద్రతపై వివరించాలని తెలిపారు. వచ్చే వర్షాకాలంలో గ్రామాలలో పారిశుధ్యం, మురుగు కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వ్యర్ధాల తొలగింపు, భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తరలించాలని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేసుకోవాలని, రాష్ట్ర, కేంద్ర ప్రకృతి విపత్తుల ప్రతిస్పందన బృందాలను, రెస్క్యూ బృందాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామపంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సభలు నిర్వహణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ కు రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రతి రోజు పారిశుద్ధ్య పనుల నిర్వహణపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. 4 రోజుల పాటు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామసభలు, డివిజన్, వార్డు సభలు అధికారుల సమన్వయంతో నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్, ముఖ్య ప్రణాళిక శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.....

**మెదక్/ కొల్చారం జూన్ 02(అక్షర కలం):-**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు రాష్ట్ర కార్మిక ఉపాధి,శిక్షణ, పరిశ్రమలు, గనుల భూగర్భ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వెంకట స్వామి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా రాష్ట్ర కార్మిక ఉపాధి,శిక్షణ, పరిశ్రమలు, గనుల భూగర్భ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వెంకట స్వామి జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలకు మంత్రి హాజరై తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పి శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ,మున్సిపాలిటీ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,గ్రంథాలయల చైర్మన్ సుహాసిని రెడ్డి, ఆర్డీవో రమాదేవి, ప్రజా ప్రతినిధులు, స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955